విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 2, జూన్ 2024

చక్రాయపేటలో మలేరియా మాసోత్సవాలు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని చక్రాయపేట గ్రామంలో జూన్ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే మలేరియా మాసోత్సవాలను జిల్లా మలేరియా అధికారి శనివారం చక్రాయపేట గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ఇంటిలోని నీటి నిలువలను వారానికి రెండుసార్లు శుభ్ర పరచు కోవాలని,నీటి నిల్వలపైమూతలు ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ ఉండే పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలలో పాత డబ్బాలు , పాత టైర్లు,ప్లాస్టిక్ గ్లాసులు, తాగి పారవేసిన కొబ్బరి బోండాలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది అందరు దోమల వల్లవచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు, తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ, మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడి కార్యకర్తలు కూడ పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఇంటింటికి మాలతీయాన్ స్ప్రేయింగ్ చేయించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సామాజిక ఆరోగ్య అధికారి గంగాధర్, అనంతపురం సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్ మూర్తి, అశ్వర్థ నారాయణ, ఐసీడీస్ సూపెర్వైజర్ ఉమాదేవి,హెల్త్ మరియు వెల్ నెస్ సెంటర్ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ అసిస్టెంట్ లు, సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

నిఘా నీడలో సమస్యాత్మక గ్రామాలు...

విశాలాంధ్ర-యాడికి: సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాడిపత్రిలో జరిగిన ల్లర్ల తరహా నేరాలు జరగకుండా నిరోధించడంలో భాగంగా పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని శనివారం యాడికి సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేశామని, అల్లర్లు చేసిన ప్రోత్స హించిన వారిపై ఉక్కుపాదంతో పోలీసులు చర్యలు తీసుకుంటారని, ప్రజలు, రాజకీయ నాయకులు పోలీస్ అధికారులకు సహకరించి సంమయనంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు.

ఇద్దరి అరెస్టు...

19 బాక్సుల కర్నాటక మద్యం, ఆటో స్వాధీనం

విశాలాంధ్ర-అనంతపురం: ఎస్పీ గౌతమిసాలి ఆదేశాలతో అనంతపురం సెబ్ పోలీసులు భారీగా కర్నాటక మద్యం పట్టుకున్నారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో అనంతపురం సెబ్ సి.ఐ యల్లయ్య వారి సిబ్బందితో కలిసి అనంతపురం టౌన్ వికలాంగుల కొట్టాలకు చెందిన దేవరకొండ చంద్ర మరియు మాల జెన్ వద్ద నుండి 05 కర్నాటక మద్యం బాక్సుల్లో480 (90ఎంల్) టెట్రా పాకెట్లు సీజ్ చేయడమైనది . తదుపరి కూడేరు మండలం మరుట్ల-2 గ్రామానికి చెందిన ఎరుకల శివయ్య వద్ద ఆటోలో తరలిస్తున్న 14 కర్నాటక మద్యం బాక్సులు నందు 1344 (90ఎంల్) టెట్రా పాకెట్లు మరియు ఆటో ను సీజ్ చేయడమైనది. సీజ్ చేసిన మొత్తము 19 కర్నాటక మద్యం బాక్సుల్లో 1824 (90ఎం ఎల్)టెట్రా పాకెట్లు ఉన్నాయి. వీటి విలువ రూ. 1,23,120 ఉంటుంది. కూడేరు, అనంతపురము చుట్టుపక్కల అధిక ధరలకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని సి.ఐ యల్లయ్య తెలిపారు.

ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర-కూడేరు: అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కల్పించి పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం కుడేరు, కడదరకుంట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు పనుల దగ్గరకు పోయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రోజు కూలీ రూ.300 ఇస్తామని చెప్పినా ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. మండలంలో కూడా చాలా తక్కువ మందికి పనులు కల్పిస్తున్నారని, పనులదగ్గర కనీస సౌకర్యాలు లేవని మండిపడ్డారు. ఉన్నతాధికారులు గ్రామాల్లో కూలీలకు అవగాహన సదస్సులు కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. పనిముట్లు గంప, పార, గడ్డపార ఇవ్వాలన్నారు. సమ్మర్ అలవెన్స్ లు అదనపు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.వెంకటేష్, రాధాకృష్ణ, జగన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో వైసీపీ కన్వీనర్

విశాలాంధ్ర- డి.హీరేహాళ్: మండల పరిధిలోని మదేనహళ్ళి గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మల్లికార్జున గౌడ మరియు మానసల వివాహ రిసెప్షన్ బళ్ళారి పట్టణంలోని బసవదళ కళ్యాణ మంటపం నందు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పాటిల్ సందీప్ గౌడ, మర్రిస్వామి, గిరిబాబు, శింగాడి మంజు, మల్లికార్జున రెడ్డి, దుర్గేష్ పాల్గొన్నారు.

కౌంటింగ్ సజావుగా జరిగేందుకు సహకరించాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి వినోద్‌కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు - 2024పై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ కోసం జేఎన్టీయూలో పార్లమెంట్ నియోజకవర్గం మరియు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జేఎన్టీయూ మెయిన్ బిల్డింగ్, ఈసీఈ డిపార్ట్మెంట్ బిల్డింగ్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో కౌంటింగ్ చేపట్టడం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ జిల్లాకు ముగ్గురు పరిశీలకులను నియమించడం జరిగిందని, అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా మనీష్ సింగ్ ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా సి.అజయ్ నాథ్ ఝ , రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అజయ్ కుమార్ ను కౌంటింగ్ అబ్జర్వర్లుగా నియమించామని అబ్జర్వర్లు ఆదివారం జిల్లాకు చేరుకుంటారన్నారు. కౌంటింగ్ కు ఒక గంట ముందు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుందని, మంగళవారం ఉదయం 06:30 గంటల తర్వాత అభ్యర్థులు / చీఫ్ ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. తాడిపత్రి ఆర్.ఓ రాంభూపాల్ రెడ్డి ఆరోగ్యం బాగాలేక బీపీ విపరీతంగా పెరిగి సెలవు పెట్టడం జరిగిందని, ఆయన స్థానంలో తాడపత్రి రిటర్నింగ్ అధికారిగా శిరీషను ప్రభుత్వం నియమించిందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించడం జరుగుతుందని, 30 నిమిషాల తర్వాత ఈవీఎం కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ లేటెస్ట్ సూచనలను జారీ చేసిందన్నారు. అభ్యర్థులకు, ఏజెంట్లకు జేఎన్టీయూలోని మూడు బ్లాక్స్ వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి ప్యాక్డ్ ఫుడ్ అందించడం జరుగుతుందని, అందులో బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్, లంచ్ ఉంటుందని, పేమెంట్ బేసెస్ లో ఫుడ్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు శనివారం సాయంత్రం 5 గంటలలోపు ఏజెంట్ల నియామకానికి పేర్లు నమోదు చేసుకోవాలని, 5 గంటల తర్వాత ఎవరు పేర్లు ఇచ్చినా ఐడి కార్డు ఇవ్వడానికి వీలు ఉండదన్నారు. నాలుగవ తేదీ ఏజెంట్లంతా ఉదయం 7 గంటలలోపు కౌంటింగ్ హాల్ లోపల ఉండాలన్నారు. అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టి ఎన్నికలకు సంబంధించిన అన్ని వివరాలు అందిస్తున్నామని, క్రమశిక్షణతో ఉండే వారిని ఏజెంట్లుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కౌంటింగ్ ముగిసే వరకు అంకిత భావంతో పనిచేయాలి

అనంతపురం రేంజ్ డి.ఐ.జి షిమోషి, ఎస్పీ గౌతమిసాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు అధికారులు, పోలీసుల సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని శనివారం అనంతపురం రేంజ్ డి.ఐ.జి షిమోషి, ఎస్పీ గౌతమిసాలి అన్నారు. ఎలాంటి సవాళు ఎదురైనా ధీటుగా ఎదుర్కొనేలా పోలీసు సిబ్బందిని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈరోజు నుండీ కౌంటింగ్ ముగిసే వరకు ఎవరికి అప్పగించిన విధులు వారు సక్రమంగా, సమర్థవం తంగా నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. కౌంటింగు జరిగే అనంతపురం జెఎన్టీయు, పరిసరాలను డీఐజీ, ఎస్పీలు పరిశీలించారు. కౌంటింగు కేంద్రాల వద్ద బందోబస్తు మొదలు సమస్యాత్మక గ్రామాలు మరియు కాలనీలలోని పికెట్లు, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీంలు ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్న నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ముందస్తుగానే శనివారం నుంచే విధుల్లో నిమగ్నమయ్యారు. ఏవైనా అల్లర్లు, గొడవలు జరిగి భారీగా జనాలు గుమిగూడిన సందర్భాలలో నద్దుమణిచడంలో భాగంగా పోలీసు సిబ్బంది స్టోన్ గార్డులు, బాడీ ప్రొటెక్టర్స్, హెల్మెట్లు, లాఠీలు, రోప్ లు, డ్రాగన్ లైట్లు దగ్గర ఉంచుకుని విధుల్లో పాల్గొన్నారు. అధునాతన ఆయుధాలు ధరించిన కేంద్ర, రాష్ట్ర, జిల్లా పోలీసు బలగాలు వజ్ర, వాటర్ కేనన్ వాహనాలు సిద్ధంగా ఉంచు కున్నారు. జనాన్ని చెదరగొట్టడం కోసం మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ వాహనాలకు సైరన్ తో పాటు పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకున్నారు.

జెఎన్టీయులో పటిష్టంగా భద్రత

విశాలాంధ్ర-అనంతపురం: కౌంటింగ్ జరిగే జేఎన్‌టీయూ , పాలిటెక్నిక్ కళాశాలల ఆవరణల్లో ఎస్పీ గౌతమిసాలి కలియ తిరిగి భద్రతతో పాటు ఆ ప్రాంగంణం లోపల, వెలుపల ఏర్పాట్లు .. వాహనాల పార్కింగ్ బందోబస్తు చర్యలను ఎస్పీ సమీక్షించారు. ఈ రెండు కళాశాలల ప్రాంగణాలలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పార్కింగ్ స్థలాలను పరిశీలించి మెరుగైన చర్యల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. జెఎన్టీయులోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ దారులు మినహాయించి మిగితా మార్గాలేవీ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనివల్ల ఎన్నికల అధికారుల అనుమతి ఉన్నవారు మాత్రమే పోలీసుల తనిఖీల గుండా కౌంటింగు కేంద్రాల్లోకి వెళ్లొచ్చేలా చర్యలు తీసుకున్నారు.

డీసీఈబీలో జరిగిన అక్రమాలపై విచారణ చేయండి

- అనంత సంకల్పం మెటీరియల్ పేరుతో లక్షల రూపాయలు దోపిడీ
- ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: డీసీఈబిలో అక్రమాలపై విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ వరలక్ష్మీకి శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుల్లయ్య స్వామి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు 2023 -24 సం..లో పదవ తరగతి విద్యార్థులకు అనంత సంకల్పం మెటీరియల్ లక్షల రూపాయలు సేకరించారని, అయితే విద్యార్థులకు సకాలంలో మెటీరియల్ అందించలేదని అన్నారు. అనంత సంకల్పం కోర్సు ప్రతి సంవత్సరం 100 రోజులు ఉన్నట్టు వాటిని ఈసారి 70 రోజులకు కుదించి.. ప్రభుత్వ విద్యాసంస్థలకు అనంత సంకల్పం మెటీరియల్ అందలేదు. ఇటీ వల్లే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అనంతపురం జిల్లాకు 24వ స్థానానికి పరిమితమయింది. దీనిపైన తప్పుడు నివేదికలు తప్పుడు లెక్కలు చూపించి లక్షల రూపాయలు స్వాహా చేశారని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో ఎఫ్ఏ వన్ ఎఫ్ ఏ టు ఎస్సే వన్ ఎస్సే టు పరీక్షల కోసం జిల్లాలో 650 ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలలని ఒక విద్యార్థికి రూ.200లు వసూలు చేశారు దీనిని డీసీఈబీ ఖాతాకి చెల్లించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.100 నుంచి రూ.150లు మాత్రమే వసూలు చేయాలి కానీ పాఠశాలల నుంచి అధికంగా వసూలు చేశారని ఆరోపించారు. ఇంత ఎక్కువ సొమ్మును వసూలు చేసినా కూడా విద్యార్థులకు సంబంధించిన పరీక్షలలో మార్కులో అప్లోడ్ చేయకుండా డిసిఇబి నిర్లక్ష్యం చేసిందన్నారు. తక్షణమే డిసిఇబి కార్యదర్శి పురుషోత్తం బాబును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంత సంకల్పం మెటీరియల్ ముద్రలో , మార్కుల అప్లోడ్‌లో జరిగిన అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించి డిసిఇబి బోర్డ్ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, నాయకులు పవన్, రారాజు, హర్ష పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా పాలన రావాలి..

మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని మాజీ మంత్రి పరిటాల సునీత ఆకాంక్షించారు. హనుమజ్జంతి సందర్భంగా శనివారం పరిటాల సునీత పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా రామగిరి మండలం నసనకోట సమీపంలోని పురాతన తిరుమల దేవర దేవస్థానం దగ్గర కొలువైవున్న శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, ఆ తర్వాత రాప్తాడు మండలం హంపాపురం సమీపంలో వెలసిన మౌనగిరి క్షేత్రంలోని ఆంజనేయ స్వామి వారిని, అనంతరం అనంతపురం కోర్టురోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారిని కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి దర్శించుకున్నారు. ఆలయాల నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. నియోజకవర్గంలో ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని.. పాడి పంటలతో అంతా సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించారు.

పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

విశాలాంధ్ర-ఉరవకొండ: పొగాకు వాడడం వల్ల ఆరోగ్యానికి హానికర దుష్ప్రభావాలు జరుగుతాయని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావనిఅన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో పొగాకు వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ సిగరెట్లు గుట్కా ఖైని లాంటివి వాడకం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం ఉంటుందని, ఎన్నో రకాలైన క్యాన్సర్లు, శ్వాసకోశ వ్యాధులు, దంత సమస్యలు, గుండె జబ్బులు, సెక్సువల్ సమస్యలు వస్తాయని వివరించారు. యువతీ యువకులు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. దీర్ఘకాలికంగా పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల శరీరంలో వ్యాధినిరోధక శక్తి తగ్గడం డయాబెటిస్ లాంటి జబ్బుల బారినపడతారని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగ రంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణ లత, ఫార్మసీస్ట్ మంగమ్మ సిహెచ్ఓ భారతి సిఓ భగవాన్ దాస్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ఒకరోజు శిక్షణ తరగతులు..

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు ఒక్కరోజ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగినది. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వంట చేస్తున్న కుక్, హెల్పర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి1, చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారి2, సాయి కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం, పెట్టడం ఒక అదృష్టంగా భావించాలి అని అన్నారు. వంట మనుషులు పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని రుచి, శుభ్రత, మెనూప్రకారంగా ప్రతిరోజు మెనూ ప్రకారంగా నాణ్యమైన, రుచికరమైన భోజనం తప్పకుండా పాటించాలి అన్నారు. మండల విద్యాశాఖ అధికారి2 సాయి కృష్ణ, మాట్లాడుతూ ప్రభుత్వం వారు తిరుపతిలోని తాజ్ హోటల్ ద్వారా రూపొందించిన వంట వీడియోలను పరిశీలించి నేర్చుకుని, ప్రతిరోజు ఒక వంటకాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ జయమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు వంట చేసేటప్పుడు ఖచ్చితంగా పరిశుభ్రతను పాటించాలని అన్నారు. వంట చేసేటప్పుడు పాన్ బీడీ మసాలా గుట్కా వంటి వాటిని నమలడం మంచిది కాదు అన్నారు. అనంతరం రోజుకొక మెనూ ప్రకారంగా, వంటకాలుచేసే వీడియోలను పిపిటి ద్వారా వివరించడం జరిగింది. కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లువెంకటరమణ, శివప్రసాద్, ఆదిలక్ష్మి, ఎంఆర్సి సిబ్బంది అకౌంటెడ్ఆంజనేయులు, డేటా ఎంట్రీ ఆప్టర్ ఆదామ్మి, కుంటేన్న, వివిధ గ్రామాల నుండి పాఠశాల మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయం లో శ్రీ హనుమాన్ జయంతి శనివారం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు, పూజలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణ చేసి హనుమద్ వ్రతం నిర్వహించారు. క్షణక్షరి హెూమము, మహాపూర్ణావతి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. స్వామి సన్నిధిలో మడుగు తేరు నిర్వహించారు. ఈసందర్భంగా నైమిషారణ్య పీఠాధిపతి బాలా బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ వారు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయ సన్నిధిలో ప్రవచనం చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు తనయుడు కాల్వ భరత్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త కాశీనాథ్ శెట్టి, మాజీ సర్పంచ్ బెల్లి హనుమంత రెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రాసన కార్యక్రమం

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి సందర్భంగా పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని దొడ్డికయ్యలు ఆంజనేయస్వామి, చెన్నకేశవ స్వామి, దుర్గాంజనేయ స్వామి, మరువ ఆంజనేయ స్వామి విగ్రహాలను తమలపాకులతో ఆకు పూజ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఘనంగా జయంతిని భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కొబ్బరి టెంకాయలను సమర్పించి, అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలువుదీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో విజయ్‌కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ రోజున గొడవలకు దిగితే కఠిన చర్యలు

చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఊరుకోం... ఏఎస్పీ విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: ఎన్నికల కౌంటింగ్ రోజున చిన్న గొడవలకు దిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ విజయభాస్కర్ తెలిపారు. శనివారం ఎస్పీ గౌతమి సాలి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి గుంతకల్ టౌన్ , రూరల్ పరిధిలోని పోలీసు లకు ఎన్నికల కౌంటింగ్ రోజున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి దిశా నిర్దేశం చేశారు. గుంతకల్ నియోజకవర్గం ప్రజలకు కూడా పలు సూచనలు తెలియజేశారు. గుంతకల్ పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉందని ఈ ఉత్తర్వుల ప్రకారం నలుగురి కంటే ఎక్కువ గుమిగూడటం నిషేధం, చట్టవిరుద్ధం 30 పోలీస్ యాక్టు అమల్లో ఉందని పోలీసుల ముందస్తు అనుమతి లేనిదే ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నప్పుడు కానీ, తర్వాత గానీ ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు చేయరాదు. అల్లర్లు, గొడవలకు దిగితే చట్టపరిధిలో గట్టిగా బుద్ధి చెబుతాము ఎన్నికల కౌంటింగ్ రోజున గుంతకల్ పట్టణంలో అన్నిచోట్లా మద్యం అమ్మకాలు నిషేదించడమైనది. ఎన్నికల ఫలితాల రోజున అన్ని పార్టీలు వారు గెలుపు ఓటమిని సమానంగా చూడాలని తెలిపారు.పట్టణంలో డీజేలు, మైక్ లు, తప్పెట్లతో ఊరేగింపులకు ఎలాంటి అనుమతులు ఉండవు. ప్రజలందరూ సంయమనంతో ఉండాలని అల్లర్లు, గొడవల జోలికెళితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం గుంతకల్ పట్టణంలో ప్రశాంత పరిస్థితులు ఉన్నాయని... ఇదే ప్రశాంతతను కొనసాగించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల ఫలితాల రోజున విద్యార్థులు మరియు యువత అనవసరంగా రోడ్లపైకి వచ్చి గొడవల్లో ఇరుక్కొని మీ బంగారు భవితను నాశనం చేసుకోవద్దని తెలిపారు. అనంతరం జూన్ 04 వతేదిన ఎన్నికల ఫలితాలు రోజున మొబైల్ పార్టీలు,క్యూ ఆర్ టి టీమ్ లు, రక్షక్ టీమ్ లు, బ్లూ కోల్ట్ టీమ్ లు ఏవిధంగా స్పందించాలి అని రిహార్సల్ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రామసుబ్బయ్య, గణేష్, మహేశ్వర్ రెడ్డి యస్సైలు సురేష్, దుగ్గిరెడ్డి, రంగస్వామి, స్పెషల్ పార్టీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 2, జూన్ 2024

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా వ్యవసాయ అధికారి వై.వి.సుబ్బారావు

విశాలాంధ్ర-గోరంట్ల : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పద్ధతిలో అందజేస్తామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి రైతుకు నాణ్యమైన విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు తెలిపారు, శనివారం గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామ పంచాయతీలో వేరుశనగ కాయలు పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అదేవిధంగా విత్తనకాయల నాణ్యతను రైతులతో అడిగి తెలుసుకున్నారు,

విత్తనకాయలు అవసరమైన రైతులందరూ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులందరికీ విత్తన కాయలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణ, ఏఈఓ మల్లికార్జున, ఆర్‌బీకే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైసీపీ మండల కన్వీనర్ మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపాన రామాలయం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తచెరువు మండలం నారేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి(65) మృతి చెందాడు. కొత్త చెరువు నుండి పుట్టపర్తికి మోటార్ బైకుల్లో ఆయన వెళుతుండగా బొలేరో వాహనం ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి అక్కడున్నవారు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి పరిశీలించి మృతదేహాన్ని నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

20 ఏళ్లుగా ఉచిత వేసవిబడి నిర్వహణ ప్రశంశనీయం

▸ హిందూపురం వాసుల కితాబు ▸ విద్యార్థులకు ధ్రువపత్రాల పంపణీ

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని శాంతినగర్ పక్కన వున్న త్యాగరాజ నగర్‌లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప ఆధ్వర్యంలో శనివారం కీర్తిశేషులు నాగశేషుడు జ్ఞాపకార్థం, వై.కుల్లాయమ్మ సౌజన్యంతో కొనసాగుతున్న ఇరవై ఆరవ యేడాది ఉచిత వేసవి బడి ముగింపు కార్యక్రమంలో విద్యార్థు లకు ధృవపత్రాలు, జ్ఞాపికలు పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ధృవపత్రాల పంపిణీ సంధర్బంగా డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, బి. అంజప్ప, దయానంద్, ఆర్.వి మెలోడియస్ రాజు, గణేష్ పాల్గొని ప్రసంగించారు. సాయికళ మాళప్ప దంపతులు పేద విద్యార్థులకు వేసవి కాలంలో కరాటే, కంప్యూటర్, యోగ, చిత్రలేఖనం, నృత్యాలు, సంగీతం, చక్కని దస్తూరి తదితర క్రమశిక్షణ వంటి అన్ని అంశాలు బోధించడం ప్రశంసనీయమని అన్నారు. యేడాది పొడవునా చదులకుపయోగపడే విధంగా వుండాలనే వుద్దేశ్యంతో ఏసి. రైటింగ్ ప్యాడ్లు పంపిణీ చేశారని అన్నారు. అన్నదాత సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గోళ్ళాపురం బి.యన్. మంజునాథ్ సేవలు మరువలేనివని, ఆయన పేద విధ్యార్థులకు చేస్తున్న అన్నదానం సేవలు కొనియాడదగినవని అన్నారు. కె.సాయికళ, కె.మాళప్ప దంపతులు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రతి నిత్యం క్రమ శిక్షణతో శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయని, విద్యార్థులకు వై.కుళ్ళా యమ్మ కుటుంబ సభ్యులు శివజ్యోతి సూర్యనారాయణ, ప్రేరణ భరత్‌కుమార్, కృష్ణమూర్తి, సాయి టీపి వంటకాలతో కూడిన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె.మాళప్ప, దాసప్ప, అన్నదాత శివ జ్యోతి, శారద, తేజస్విని, రామకృష్ణ, పృథ్వి, సాయి అరవింద్, కంప్యూటర్ మాస్టర్ కోదండ, ఉపాధ్యాయులు బి.యన్. కుమారి, మమత, సిరి, తేజస్విని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కంటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కంటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. శనివారం తలుపుల మండలం వేమన్నపేట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ నా సొంత గ్రామంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ శిబిరం మా తల్లిదండ్రులు కీర్తిశేషులు సంకారపు నారాయణమ్మ, కీర్తిశేషులు సంకారపు పుల్లన్నల జ్ఞాపకార్థం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 75 మంది కంటి రోగులకు ఉచిత వైద్య చికిత్సలను అందించామని, త్వరలో వీరికి ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ డాక్టర్ నరసింహులు తన సొంత గ్రామంలో ఈ శిబిర నిర్వహణ మాకెంతో సంతోషాన్నిచ్చిందని, వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించడం పట్ల డాక్టర్ నరసింహులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

.. బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం. శేఖర్.

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం. శేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ధర్మవరంలో అత్యధిక ఓట్లతో సత్యకుమార్ గెలవబోతున్నారని తెలియజేశారు. ఎన్డీఏ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గ మాత్రమే కాకుండా ఉమ్మడి అనంతపూర్ జిల్లా అభివృద్ధికి సత్య కుమార్ కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బొట్టు శ్రీనివాసులు, పుట్లూరు నరసింహులు, కార్తీక్, భూషణ, వెంగప్ప, ఆదినారాయణ, నబీరసూల్, మల్లికార్జున పాల్గొన్నారు.

చట్టపరంగా గ్రామస్తులు జీవించాలి

.. రూరల్ ఎస్సై నరేంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం : గ్రామాలలో గ్రామ ప్రజలు చట్ట పరంగా జీవించాలని ఎటువంటి గొడవలకు దిగిన కఠిన చర్యలు తోపాటు కేసులు నమోదు చేస్తామని రూరల్ ఎస్సై నరేంద్ర తెలిపారు. శనివారం మండలంలోని మల్కాపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గడ్డివాములు, శిథిలావస్థకు చేరిన ఇండ్లు, తాళాలు వేసుకున్న ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపు రోజున జూన్ 4వ తేదీ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు... గ్రామాల్లోఅల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై నరేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో గెలిచిన పార్టీల వారు విజయోత్సవ ర్యాలీలు గాని, సభలు గానీ, సమావేశాలు గాని నిర్వహించకూడదని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

9న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహణ కరపత్రాలను రోటరీ క్లబ్ కమిటీ శనివారం విడుదల చేశారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ వెంకటరమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ళ రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు-శ్రీ చౌడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి -, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి వైద్య చికిత్సలు తదుపరి ఆపరేషనుకు ఎంపికైన వారిని స్వయంగా రోటరీ క్లబ్ వారే బెంగళూరుకు తీసుకొని వెళ్లి అక్కడ కంటి ఆపరేషన్లు చేయించి కళ్ళల్లో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఆపరేషన్ల కొరకు వెళ్లిన వారికి బెంగళూరులో ఉచిత భోజనము వసతి వాహన సౌకర్యం కూడా కల్పించబడునని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఫోన్ నెంబరు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. ఈ హెచ్ ఎస్ కార్డు గాని ఆరోగ్యశ్రీ కార్డు గాని మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని రావాల్సిన అవసరం లేదన్నారు. బీపీ షుగర్ ఎక్కువ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. అదేవిధంగా ప్రతిఒక్కరూ నేత్రదానం చేసి, అంధత్వాన్ని నివారించి, రెండు జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. రోటరీ క్లబ్ వారి గాంధీ పార్కులో గల ఫ్రీజర్ బాక్స్ కూడా ఏర్పాటు చేశామని, వాటిని కూడా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సోలిగాళ్ళ వెంకటేశులు సత్రశాల ప్రసన్న కుమార్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి, మనోహర్ గుప్తా, కొండయ్య, రామకృష్ణ, కృష్ణమూర్తి, పెరుమాళ్ళ దాస్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీలు నిషేధం..

విశాలాంధ్ర-ధర్మవరం: జూన్ 4వ తేదీన నిర్వహించబడే ఎన్నికల ఫలితాలయందు ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు సహనముతో ఉండాలని, ఏ పార్టీ గెలిచినా కూడా విజయోత్సవ ర్యాలీలపై నిషేధం ఉందని వన్‌టౌన్ సీఐ. సుబ్రమణ్యం, టూ టౌన్ సిఐ. అశోక్ కుమార్, రూరల్ సీఐ. ఆరోహణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులు గుంపులుగా చేరి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు, ర్యాలీలు చేసేందుకు అనుమతి లేదన్నారు. విజయం సాధించిన పార్టీల వారు బాణాసంచా కాల్చరాదని స్పష్టం చేశారు. కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రౌడీ చీటర్లకు గట్టి హెచ్చరికలకు జారీ చేశామని తెలిపారు. అల్లర్లకు గొడవలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేసి జిల్లా బహిష్కరణ లేదా పీడీ యాక్ట్ అమలు చేస్తామని చెప్పారు. కౌంటింగ్ రోజున ఎస్పీ ఆదేశాల మేరకు కేంద్ర సాయుధ బలగాలను మొహరించడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో డ్రోన్ కెమెరా ద్వారా వీడియోలను చిత్రీకరిస్తామని తెలిపారు. పోలీసులు ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎండాకాలంలో పశు పక్షాదులకు తాగునీటి సౌకర్యం కల్పించండి : డాక్టర్ కుళ్లాయప్ప

విశాలాంధ్ర-ధర్మవరం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున ప్రజలు పశుపక్షాదులకు తాగునీటి సౌకర్యం కల్పించి, వాటి ప్రాణాలకు అండగా ఉండాలని డాక్టర్ కుళ్లాయప్ప తెలిపారు. శనివారం ఆయన జూన్ 5న అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కొన్ని విషయాలను తెలియ జేశారు. ముందు తరాలకు పర్యావరణ పరిరక్షణపై పూర్తి అవగాహన ఇవ్వాలని తెలిపారు. ప్రకృతి వినాశనముతో రాబోయే రోజుల్లో మానవుని మనవు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. కాబట్టే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీలు వదిలే విషవాయువు వల్ల ఓజోన్ పొర దెబ్బతింటుందని తెలిపారు. దీనివల్ల విపరీతమైన వేడి పెరిగి మానవులకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఫ్యాక్టరీలు, భవనాలు, కట్టాలన్న రోడ్డు వేయాలన్నా చెట్ల మీదనే వేటుపడుతోందని, నరికిన చెట్ల స్థానములో మరొక మొక్క నాటాలని ఆలోచన లేకుండా పోవడం బాధాకరమని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లు వాడడం తగ్గించి బట్ట బ్యాగులను వాడటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. నేటి యువతి యువకులు బాధ్యతగా స్వీకరించి అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

అప్పుల బాధ తాళలేక చేనేత కార్మికుడు ఆత్మహత్య..

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల కేంద్రం లోని ఇంద్రానగర్‌లో నివాసముంటున్న చేనేత కార్మికుడు రఫిక్(43) శనివారం తన నివాసంలో మగ్గం గుంజుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలియజేసిన వివరాల మేరకు రఫిక్ దాదాపు 20 సంవత్సరాలుగా చేనేత కార్మికుడిగా ఉంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇటీవల కాలంలో చేనేత పరిశ్రమ పూర్తి కుంటపడటంతో తనకున్న నాలుగు మగ్గాలు నేత కార్మికులు లేక తానే ఒక మగ్గాన్ని నేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు దాదాపు సుమారు 20 లక్షల వరకు అప్పు చేశాడని అప్పుల వాళ్లకు సమయానికి ఇవ్వలేక చెక్కులు అందించాడు చెక్కులు సమయం పూర్తి అయిపోవడంతో నిన్న ముదిరెడ్డిపల్లి, బెంగళూరు కు చెందిన అప్పు ఇచ్చిన వ్యక్తిలు ఇంటికి వచ్చి గలాటా చేశార ని ఈ అవమానాన్ని భరించలేక మగ్గానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇతనికి భార్య యాస్మిన్ (40) కుమార్తె షాహీన 9వ తరగతి, కుమారుడు షేక్షావలి ఆరవ తరగతి చదువుతున్నారు. ఇంటి పెద్ద అర్థాంతరంగా చనిపోవడంతో కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని గాంధీనగర్‌లో గల శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు అర్చకులు, ఆలయ కమిటీ, భక్తుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి విగ్రహానికి జలాభిషేకం, క్షీరాభిషేకం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడమ నిర్వహించారు. తదుపరి వివిధ అర్చకుల ద్వారా స్వస్తి వాచనం నవగ్రహ కలశ స్థాపన, నవగ్రహ శాంతి పూజ, పంచామృతాభిషేకం కళాకర్షణ, మన్యుసూక్త హెూమాలు నిర్వహించారు. తదుపరి పూర్ణాహుతి కార్యక్రమం కూడా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యంలో ఆలయానికి తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని దిగువపేరిలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో, అదేవిధంగా చెరువు కట్ట వద్ద గల జీవి ఆంజనేయ స్వామి దేవాలయంలో కూడా శనివారం హనుమాన్ జయంతి వేడుకలు భక్తులు అర్చకులు నడమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తొలిత జలాభిషేకం, పంచామృతాభిషేకం, వివిధ ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ రకాల పూజలతో పాటు తులసి మాల, వడమాల, వివిధ పండ్లతో మాల చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తాదుల పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలను కూడా అర్చకులు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఇరు దేవాలయాల వారు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

ప్రత్యేక అలంకరణతో పంచముఖి ఆంజనేయ స్వామి

విశాలాంధ్ర-అమడగూరు : మండల కేంద్రంలో, పలు గ్రామాలలో వివిధ రూపాలలో వెలిసి ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయాలలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు నియమనిష్టలతో స్వామి వారిని వివిధ రకాల పూలమాలలు, తులసి మాలలు, తమలపాకు మాలలతో ప్రత్యేకంగా అలంకరించి స్వామికి కాయ కర్పూరాన్ని సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ సిబ్బంది దేవాలయాలకు తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళలు, వృద్ధు లు యువకులు, పిల్లలతో పాటు కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు అయ్యారు.

హోరెత్తిన అంజన్న నామస్మరణ

విశాలాంధ్ర-పెనుకొండ: హనుమాన్ జయంతి సందర్భంగా పెనుకొండ మున్సిపాలిటీలోని పేరుగాంచిన ఊరివాకిల ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి ప్రతిమను వెన్నతో అలంకరించారు నిర్వహించారు. భక్తులు ఎక్కువ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. మరియు ఇస్లాపురం గ్రామంలో జ్యోతుల మహోత్సవం నిర్వహించి, ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గా గెలుపొందాలని ఆమెకు మంత్రి పదవి కూడా రావాలని అదేవిధంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కావాలని పూజలు నిర్వహించి ,హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తులు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీరాములు యాదవ్, కౌన్సిలర్ హనుమంతు, పోతన్న, ప్రదీప్, శ్రీనివాసులు తదితర నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు వడ్డి శ్రీహరి ,సురేష్ మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పెనుగొండ హిందీ ఉపాధ్యాయుడు జాబిలిని వరించిన విద్యా ప్రదాత సేవా పురస్కారం

విశాలాంధ్ర-పెనుకొండ: అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ విద్యా చైతన్య సదస్సు2024 హిందూపురం పట్టణంలోని జామియా ఈద్గా ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో జాబిలి చాంద్ బాషాకు విద్యా ప్రదాత పురస్కారం అందజేశారు.. జాబిలి చాంద్ బాషా కోగిర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాదుగా పనిచేస్తున్నాడు.

గత 22 సంవత్సరాలుగా ఒక ఉపాధ్యాయుడిగా,కవిగా, రచయితగా,సామాజ సేవకుడిగా .. విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందజేస్తూ మైరుగైన భావిభారత పౌరులుగాతీర్చుదిద్దుతున్నారు.విద్యార్థులను కేవలం చదువులోనే కాక సామాజికంగా మానసికంగా వికశింపజేసేందుకు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను భాగస్వామ్యం చేసారు.అంతే గాక తను పనిచేసిన ప్రతిపాఠశాలలోసరస్వతిదేవి ,మహాత్మగాంధీ విగ్రహాలను దాతల సహకారంతో ఏర్పాటు చేయించారుహిందూపురం జామియా మసీదు కమిటీ, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ కమిటీ సభ్యుల చేతులమీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సదస్సులో ఉమ్మడి అనంతపురం సత్యసాయి జిల్లాల నుండి 100 మంది పదవ తరగతి, ఇంటర్ టాపర్ విద్యార్థులకు ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

రైతు భరోసా కేంద్రాలకు చేరిన వేరుశనగ కాయలు

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని రాంపురం రైతు భరోసా కేంద్రానికి శనివారం 167 ప్యాకెట్లు వేరుశనగ కాయలు విత్తన పంపిణీకి చేరాయి. వెంకటరెడ్డి పల్లి రైతు భరోసా కేంద్రానికి 100 ప్యాకెట్లు కోనాపురం రైతు భరోసా కేంద్రానికి 67 ప్యాకెట్లు దుద్దె బండ రైతు భరోసా కేంద్రానికి 251 ప్యాకెట్ల వేరుశనగ విత్తనాలు చేరాయి, సకాలంలో వర్షాలు పడడంతో రైతుల విత్తనాలు సిద్ధం చేసుకోవడానికి వేరుశనగ కాయలు సబ్సిడీతో ప్రభుత్వం సరఫరా చేస్తున్నామని రాంపురం రైతు భరోసా అధికారి రమ్య తెలిపారు.

ఆటో-వ్యాన్ ఢీ : ఇద్దరు దుర్మరణం

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలం బసంపల్లి వద్ద ఆటో వ్యాన్ ఢీకొన్న ఘటనలో ధర్మవరం పట్టణం ఎర్రగుంటకు చెందిన నారాయణ (48), ఇందిరమ్మ కాలనీకి చెందిన కంది మల్ల కృష్ణయ్య (65) అక్కడికక్కడే మృతి చెందారు. సికేపల్లి పోలీసులు తెలిపిన ప్రకారం కొత్తచెరువు నుండి ధర్మారం వైపు ఆటోలో వస్తుండగా, ధర్మారం వైపు నుండి కొత్తచెరువు వైపుకు వెళ్లే వాహనం ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నారాయణ కృష్ణయ్య ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం కేసు నమోదు చేసుకొని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందించారు. 407 వ్యానును స్వాధీనం చేసుకున్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 2, జూన్ 2024

9న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహణ కరపత్రాలను రోటరీ క్లబ్ కమిటీ శనివారం విడుదల చేశారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు, ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యము అని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ వెంకటరమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ళ రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు-శ్రీ చౌడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి -, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి వైద్య చికిత్సలు తదుపరి ఆపరేషనుకు ఎంపికైన వారిని స్వయంగా రోటరీ క్లబ్ వారే బెంగళూరుకు తీసుకొని వెళ్లి అక్కడ కంటి ఆపరేషన్లు చేయించి కళ్ళల్లో ఉచితంగా లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. ఆపరేషన్ల కొరకు వెళ్లిన వారికి బెంగళూరులో ఉచిత భోజనం వసతి వాహన సౌకర్యం కూడా కల్పించబడునని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఫోన్ నెంబరు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు. ఈ హెచ్ ఎస్ కార్డు గాని ఆరోగ్యశ్రీ కార్డు గాని మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని రావాల్సిన అవసరం లేదన్నారు. బీపీ షుగర్ ఎక్కువగా ఉంటే తగ్గించుకొని రావాలని తెలిపారు.

రైల్వే స్టేషన్ రహదారి మురుగునీటి మయం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు, రైల్వే స్టేషన్ వెళ్లే రహదారిలో ఉన్న బుగ్గ టు అనంతపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, శివాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల సమీపంలోని భూగర్భ డ్రైనేజీ రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారి మురుగు నీటిమయం అవుతోంది. దీంతో రైల్వే స్టేషన్ వెళ్లే ప్రయాణికులు, ఆ ప్రాంతంలో నిశించే ప్రజలు, దేవాలయాలకు వచ్చే భక్తులకు ముక్కు దులాలు పగిలే విధంగా మురుగు నీటి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా మురుగునీరు నిలబడిన ప్రాంతంలో చాలా రోజులు మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఉత్పత్తి అయి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చి ప్రజలు అనారోగ్య పాలై ఆర్థికంగా, ఆరోగ్యంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి ఇదే విధంగా మురుగునీరు నిల్వ ఉంటుందని వాపోతున్నారు. ఈ ప్రాంతం లో వర్షం వచ్చిందంటే మురుగునీరు, వర్షపు నీరు రెండు ఏకమై ఒక కుంటల ఏర్పడి చాలా రోజులు నిల్వ ఉండి ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తుంద న్నారు. గతంలో పలుమార్లు మురుగు నీటి సమస్యపై పలు పత్రికలలో ప్రచురించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో మురుగు నీటిలో మొక్కలు నాటి నిరసన తెలిపారు. ఇంత చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం తూతు మంత్రంగా మురుగునీటి సమస్య పరిష్కరిస్తున్నారు. కానీ రోడ్డుపై మురుగునీరు పారకుండా సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని పలువురు ప్రజలు మాట్లాడుకుంటు న్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ రహదారి మురుగునీరు పారుతున్న ప్రాంతం సమీపంలో సచివాలయం ఉంది. సచివాలయంలో ఉన్న మౌలిక సదుపాయాల అధికారి ఏ మాత్రం

పట్టించుకోకపోవడం నిద్రావస్థకు నిదర్శనం అన్నారు. కావున ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై పారుతున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

డీసీఈబీలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టండి

- అనంత సంకల్పం మెటీరియల్ పేరుతో లక్షల రూపాయలు దోపిడీ

- ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: డీసీఈబిలో అక్రమాలపై విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ వరలక్ష్మీకి శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుల్లయ్య స్వామి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు 2023-24లో పదవ తరగతి విద్యార్థులకు అనంత సంకల్పం మెటీరియల్ లక్షల రూపాయలు సేకరించారని, అయితే విద్యార్థులకు సకాలంలో మెటీరియల్ అందించలేదని అన్నారు. అనంత సంకల్పం కోర్సు ప్రతి సంవత్సరం 100 రోజులు ఉన్నట్టు వాటిని ఈసారి 70 రోజులకు కుదించి.. ప్రభుత్వ విద్యాసంస్థలకు అనంత సంకల్పం మెటీరియల్ అందలేదు. ఇటీ వల్లే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అనంతపురం జిల్లాకు 24వ స్థానానికి పరిమితమయింది. దీనిపైన తప్పుడు నివేదికలు తప్పుడు లెక్కలు చూపించి లక్షల రూపాయలు స్వాహా చేశారని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో ఎఫ్ఏ వన్ ఎఫ్ ఏటు ఎస్సే వన్ ఎస్సే టు పరీక్షల కోసం జిల్లాలో 650 ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కొక్క పాఠశాలలని ఒక విద్యార్థికి రూ.200లు వసూలు చేశారు దీనిని డీసీఈబీ ఖాతాకి చెల్లించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.100 నుంచి రూ.150లు మాత్రమే వసూలు చేయాలి కానీ పాఠశాలల నుంచి అధికంగా వసూలు చేశారని ఆరోపించారు. ఇంత ఎక్కువ సొమ్మును వసూలు చేసినా కూడా విద్యార్థులకు సంబంధించిన పరీక్షలలో మార్కులో అప్లోడ్ చేయకుండా డిసిఇబి నిర్లక్ష్యం చేసిందన్నారు. తక్షణమే డిసిఇబి కార్యదర్శి పురుషోత్తం బాబును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంత సంకల్పం మెటీరియల్ ముద్రలో, మార్కుల అప్లోడ్‌లో జరిగిన అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించి డిసిఇబి బోర్డ్ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, నాయకులు పవన్, రారాజు, హర్ష పాల్గొన్నారు.

15 రోజులకు ఒకసారి పిల్లల బరువును నమోదు చేయాలి

అంగన్వాడీ కార్యకర్తలతో సూపర్వైజర్ కె.లీలావతి

విశాలాంధ్ర - అగళి : స్థానిక పాండురంగ స్వామి దేవాలయంలో ని అంగన్వాడీ కేంద్రంలో శనివారం సూపర్వైజర్ కె.లీలావతి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. సూపర్వైజర్ కే లీలావతి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనలు మేరకు పని చేయాలని పిల్లలకు 15 రోజులకు ఒకసారి పిల్లలను బరువులు కొలతలు వేయాలని సూచించారు. అలాగే ప్రతిరోజు పిల్లల వివరాలను రికార్డులో నమోదు చేయాలన్నారు ప్రతినెల 5వ తేదీలోపు బయోమెట్రిక్ వేసి బియ్యం కోడిగుడ్లు పాలు తదితర వాటిని పొందాలన్నారు. అనంతరం అగలి సెక్టార్ పరిధి లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆంజనేయుల స్వామి ఆలయాల్లో భక్తుల సందడితో కిక్కిరి సాయి. కొత్తచెరువు లోనే మరో ఆంజనేయుల స్వామి దేవాలయం, కాలవ గడ్డ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో శ్రీకృష్ణదేవరాయ ల కాలంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణబ్రహ్మ రథోత్సవం నిర్వహించబడు తున్నది. బ్రహ్మరథోత్సవంలో భాగంగా శనివారం స్వామివారికి విశేష పూజలను పూజారులు రామకృష్ణ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. నిత్యారాధన నిత్య హెూమ, బలి హరనాధులు, వసంతోత్సవం, మహా మంగళ హారతి, తదితర కార్యక్రమాలను యజ్ఞాలను పూజలను పూజారులు నిర్వహించారు. వంశపారంపర్య నిర్వాహకులు వేచ్చం అమర్నాథ్, కుటుంబ సభ్యులు వారి కుమారులు సుమన్, రత్నాకర్, పవన్‌కుమార్,వారి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. లయ పాలకమండలి వారు యాదికి నాగరాజు, ప్రగతి శ్రీనివాసులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ప్రజా భాగస్వామ్యంతోనే క్షయవ్యాధి నిర్మూలన...

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రజా భాగస్వామ్యంతోనే క్షయవ్యాధి లేని సమాజ స్థాపన సాధ్యమవుతుందని జిల్లా క్షయ వ్యాధి, లెప్రసి అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ అన్నారు. శనివారం రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు హంపాపురం ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనికీ చేశారు. ఇందులో భాగంగా క్షయ, లెప్రసి వ్యాధి రికార్డులను, ఫాలో అప్ కార్డులను పరిశీలించారు. క్షయ వ్యాధి నివారణకు ఉపయోగించే మందులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. క్షయవ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. దమ్ము సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. నిరంతరం దగ్గు వస్తున్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ, హెచ్ఈఓ సత్యనారాయణ టీవీ సూపర్వైజర్ రేవతి, సిహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్లు నరసింహ అరుణ, ఫార్మసిస్ట్ మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, స్టాఫ్‌నర్స్ చంద్రకళ, ఏఎన్ఎం పుష్పలత, యంఎల్ హెచ్ పి చంద్రకళ పాల్గొన్నారు.

కౌంటింగ్ ఏజెంట్లు క్రమశిక్షణతో మెలగాలి

ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ ..

విశాలాంధ్ర-ఉరవకొండ: కౌంటింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో మెలగాలని సజావుగా ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ జరిగి త్వరితగతిన ఫలితాలు వెల్లడి అయ్యేలా పూర్తిగా సహకరించాలని ఉరవకొండ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ తెలిపారు. శనివారం ఉరవకొండ పట్టణంలోని దేవాంగ కళ్యాణమండపంలో ఎన్నికల ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ

కౌంటింగ్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు సూచనలను పక్కాగా పాటిస్తామన్నారు. కౌంటింగ్ హాలులో క్రమశిక్షణతో ఉండాలని ఏవైనా సందేహాలు వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. అనవసరమైన అల్లరి, సమస్యలు సృష్టిస్తే అలాంటి వారిని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటికి పంపడమే కాకుండా హద్దు మీరి ప్రవర్తించిన వారిని అరెస్ట్ చేయవచ్చునని ఎన్నికల కమిషన్ స్పష్టంగా పేర్కొందని చెప్పారు. జూన్ 4న ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఉరవకొండ నియోజకవర్గం సంబంధించి 18 టేబుల్స్ పెంచడం జరిగిందని ఫలితాలు త్వరగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ, టీడీపీ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జన్మోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: పట్టణంలో కనేకల్ రోడ్డు, శాంతినగర్, బీటీపీ రోడ్డు, మలకమూర్ చెక్ పోస్ట్‌లో వెలసిన శ్రీ ఆం డిజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి జయంతుత్సవాలను ఘనంగా నిర్వహించారు. మొల్కల్మూర్ చెక్ పోస్ట్‌లో వెలిసిన శ్రీ అభయాం జనేయ స్వామి దేవస్థానంలో ఉదయం 7 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం,10 గంటలకు గణపతి నవగ్రహ హెూమం, రామ తారక మంత్ర హెూమం, ఆంజనేయ మూల మంత్ర హెూమం, నిర్వహించారు. వందలాదిమంది భక్తాదులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయం లోని మూలవిరాట్‌ను రంగురంగుల పూలలతో అలంకరించారు. అర్చకుల మంత్ర ఉచ్చారణల మధ్య పూజా కార్యక్రమాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండ సత్యనారాయణ కమిటీ సభ్యులు భక్తాదుల సహకారంతో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నారాయణ, చైతన్య కాలేజీలపై చర్యలు తీసుకోవాలి...

ఎన్ఎస్‌యుఐ నాయకులు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: అనంతపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నారాయణ,చైతన్య విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యు ఐ నగర అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి శనివారం కళాశాల వద్ద నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫీజులు, పాఠ్యపుస్త కాలు, యూనిఫామ్స్, కార్డు బుకింగ్ పేరుతో తల్లిదండ్రులను నిలువునా మోసగిస్తూ.. దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తూ ఉన్నారు అన్నారు. జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న నిలువరించడంలో విఫలమయ్యారు అన్నారు. జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో చేస్తున్న ముందస్తు అడ్మిషన్లు విద్యను వ్యాపారం చేస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

అక్షర జ్ఞానాన్ని అంగడి వస్తువుగా మార్చొద్దు....

- విద్యా హక్కుచట్టాన్ని పటిష్ఠంగా అమలుచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్

విశాలాంధ్ర-శింగనమల: ప్రైవేటు,విద్యా సంస్థల దోపిడీలను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రైవేట్ పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అధికరేట్లకు అమ్ముతూ నిలువు దోపిడీ చేస్తున్న ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలను మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా ముడుపులతో సరిపెట్టుకొని నిర్లక్ష్యంగా ఉన్నారని, శింగనమల నియోజకవర్గంలో కొన్ని ప్రైవేటు, విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను అధిక ఫీజులతో నిలువు దోపిడీ చేస్తున్నాయన్నారు, ముందస్తు అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా నిర్వీర్యం చేస్తున్నాయని అయినను జిల్లావిద్యా శాఖాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తులోతులతూగుతున్నారన్నారు. .విద్య.ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని,అధిక ఫీజులను అరికట్టాలని విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా పాలపడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖాదికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామనిహెచ్చరించారు. ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులను చేర్చకముందు ఒకరకంగా చేర్చిన తర్వాత మరో రకంగా యాజమాన్యం వ్యవహరిస్తున్నారని, "ఏరు దాటేం తవరకు ఓడ మల్లన్న " ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న" అన్న చందంగా తయారయ్యాయని మండిపడ్డారు. పుస్తకాలకు, యూనిఫారాలకు, ఫీజులకు తదితరాలపై అధిక మొత్తంలో తల్లిదండ్రుల జేబులకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తూట్లు పొడుస్తున్న కూడా జిల్లా, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఏమాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటో విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ స్కూళ్ల దోపిడీలను అరికట్టాలన్నారు.

ఉరవకొండలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం ర్యాలీ...

ఉరవకొండలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-ఉరవకొండ: మలేరియా, డయేరియా నివారణ మాసోత్సవం ఈ నెలాఖరు వరకు జరుగుతుందని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. ఉరవకొండ పట్టణంలోనూ మరియు రాకెట్ల పిహెచ్సి పరిధిలో వైద్య సిబ్బంది మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల ని, తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సాగులో విత్తన ఎంపిక ముఖ్యమైనది

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శైలజ

- ఖరీఫ్ సాగుపై సమాయత్తు శిక్షణ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఖరీఫ్ సాగుపై సమాయత్త శిక్షణ కార్యక్రమం శనివారం ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏడీఏ శ్రీమతి శైలజ, కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ఏవో మల్లికార్జున, ఉరవకొండ ఏ డిఏ పద్మజ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా అధికారి మాట్లాడుతూ విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, ఎరువుల వాటి మోతాదులు యాజమాన్యం గురించి వివరించారు. సస్యరక్షణ చర్యలు, సస్యరక్షణ చర్యలు, సంబంధిత మందులు వినియోగం గురించి వివరించారు. విత్తనము ఎంపికనుండి మరలా పంట చేతికి వచ్చువరకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు శుభకరతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అనంతపురం టూటౌన్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్

కేంద్రసాయుధ బలగాలచే సమస్యాత్మక కాలనీలలో కొనసాగిన కవాతు



కవాతు చేస్తున్న పోలీసులు...

విశాలాంధ్ర-అనంతపురం : ఎస్పీ గౌతమిసాలి ఆదేశాల మేరకు అనంతపురం నగరంలోని టూటౌన్ సి.ఐ క్రాంతికుమార్ పర్యవేక్షణలో కేంద్రసాయుధ బలగాలు, స్థానిక పోలీసులు ఫ్లాగ్ మార్చ్ చేశారు. సమస్యాత్మక కాలనీలైన స్థానిక నాయక్ నగర్, ఆదర్శనగర్, కృపానందనగర్ లలో కవాతు కొనసాగింది. అనంతరం ఆయా కాలనీల ప్రజలతో మాట్లాడి కౌంటింగు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని... కౌంటింగు తర్వాత కూడా గెలుపోటముల ప్రభావం చూపకుండా అందరూ ప్రశాంతంగా మెలగాలని సూచించారు.